# ఇక 'స్థానిక' సంగ్రామం

- సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు
- ఈ నెల 30లోగా పీఓ, ఏపీఓ వివరాలను టీ-పోల్‌లో నమోదు చేయాలని ఆదేశం
- జిల్లా అధికారులు సైతం ఎలక్షన్‌కు సన్నద్ధం
- మూడు విడుతలుగా సర్పంచులు సమరం
- వార్డుకో పోలింగ్ స్టేషన్.. 9,500 మంది సిబ్బందికి విధులు
- జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, 7340 వార్డులు
- ఫిబ్రవరి 1న ముగియనున్న సర్పంచుల పదవీ కాలం



నీలగిరి, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ఆ హడావుడి, వేడి పూర్తిగా తగ్గిపోకముందే మరో ఎన్నికల యుద్ధం షురూ అయ్యేందుకు రంగం సిద్ధమవుతున్నది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. అన్ని రకాల వివరాలు సేకరిస్తున్నది. ఇందులో భాగంగా ఎన్నికల్లో పాల్గొనడానికి అవసరమైన సిబ్బంది వివరాలను ఈ నెల 30లోపు పంపించాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సెక్రటరీ అశోక్ కుమార్ సోమవారం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. 2019 జనవరిలో సర్పంచులు బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 1న వారి పదవీకాలం ముగుస్తుంది. టెర్మ్ పూర్తయ్యిన మూడు నెలల లోపే ఎన్నికలు నిర్వహించాలని నిబంధనలు చెబుతున్నాయి. దీంతో అధికారులు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్షన్‌కు సన్నాహాలు మొదలు పెట్టారు.

### టీ పోల్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం

పంచాయతీ ఎన్నికల కోసం కావాల్సిన అధికారులు, సిబ్బందిని స్థానిక సంస్థల కోసం వినియోగించే వెబ్‌సైట్ అయిన టీ పోల్‌లో సమాచారాన్ని నిక్షిప్తం చేయాల్సి ఉంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయినందున ఎన్నికల కోసం పని చేసిన పీఓలు, ఏపీఓలతో పాటు ఇతర సిబ్బంది వివరాలను ఈ నెల 31లోపు టీపోల్ సాఫ్ట్‌వేర్‌లో ఫీడ్ చేయనున్నారు.

### వార్డుకో పోలింగ్ స్టేషన్

సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి వార్డుకో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ స్టేషన్‌లో 200మందిలోపు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్‌ను నియమించనున్నారు. 201 నుంచి 400 మంది ఓటర్లుంటే ఒక ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 ఓటర్లుంటే ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండనున్నారు. 650 కంటే ఎక్కువ ఓటర్లుంటే రెండు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోని 844 పంచాయితీల ఎన్నికల కోసం జిల్లాలో సుమారు 13,000మంది సిబ్బంది అవసరం కానున్నారు. ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. మొదటి దశలో పనిచేసిన సిబ్బంది.. మూడో దశలో కూడా విధుల్లో ఉంటారు.

### పాత రిజర్వేషన్ ప్రకారమే

సర్పంచ్ ఎన్నికలు పాత రిజర్వేషన్ ప్రకారమే జరగనున్నాయి. రిజర్వేషన్లు 10ఏండ్ల వరకు కొనసాగున్న నేపథ్యంలో ఈ సారి కూడా అదే అమల్లో ఉంటాయి. ఇక ఓటరు జాబితాలో కూడా పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా రూపొందించారు. అయితే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ల చేరికలు, పాత ఓటర్ల తొలగింపు ప్రక్రియ కూడా ఉండనుంది.



సెంట్రల్ ఫోర్స్ బలగాలను సన్మానిస్తున్న ఎస్ఐ రాజు

## ప్రత్యేక బలగాలకు వీడ్కోలు

కట్టంగూర్, డిసెంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక సెంట్రల్ ఫోర్స్, ఐడీ బీపీ ఫోర్స్ మండలానికి వచ్చారు. ఎన్నికల అనంతరం వారు వెళ్తున్న క్రమంలో బుధవారం కట్టంగూర్ ఎస్ఐ రాజు పోలీస్ స్టేషన్‌లో వారిని శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ ప్రత్యేక బలగాల సహకారంతో మండలంలో అసెంబ్లీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ ఇబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

రామగిరి, డిసెంబర్ 6 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఎన్‌జీ)లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకులను భర్తీ చేయనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు ఈ నెల 11లోగా అన్ని సర్టిఫికెట్స్ జతచేసి దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాణిజ్య శాస్త్రం–1, బీబీఏ(ఈ కామర్స్)–1 ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

చందంపేట, డిసెంబర్ 6: పల్లి, పత్తి, వరి, మిర్చి సాగు చేస్తున్న రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఏఈఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో రైతు వేదికలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో సుమారు 2వేల మంది రైతులు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయా పంటలకు తగు సమయాల్లో వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా ఎరువులు వాడాలని సూచించారు.

## శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం



కల్యాణతంతు జరిపిస్తున్న అర్చకులు

మఠంపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో నిత్య కల్యాణాన్ని అర్చకులు బుధవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల జాబితా నమోదు

- ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్

మఠంపల్లి, డిసెంబర్ 6 : 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివే విద్యార్థుల జాబితాను సమర్థవంతంగా నమోదు చేస్తున్నట్లు ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు బాలురు 200, బాలికలు 265మంది మొత్తం 465మంది నామక పట్టికలను, విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలను మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మార్చి 2024లో ఎస్ఎస్‌సీ విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం కీత శ్రీనివాస్‌రావు, ఇంజమూరి చిరంజీవి, పెద్దారపు శ్రీమన్నారాయణ, శ్రీరాముల జానకిరాములు, పి.శారద, విజయకుమారి పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయంలో విద్యార్థుల జాబితాను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు



మిట్స్ కళాశాల బీ ఫార్మసీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం.మహేశ్‌రెడ్డి

## సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

చిలుకూరు, డిసెంబర్ 6 : ఆరోగ్య సంరక్షణలో భాగంగా నేటి తరం విద్యార్థులందరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ఎం.మహేశ్‌రెడ్డి సూచించారు. మండలంలోని మిట్స్ కళాశాల బీ ఫార్మసీ విద్యార్థులకు బుధవారం ఆయన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగ పూర్వకంగా సీపీఆర్ నేర్చుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, అధ్యాపకులు రాము పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్‌బజార్, కోఠి, హైదరాబాద్ - 500095.
టెలిఫోన్ నం. 8008705345, 9982011143.
ఇ-మెయిల్: ubin0812048@unionbankofindia.bank

మెగా ఇ–వేలం
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం కూడా దిగువ తెలియజేయబడినవి.

**ఇ–వేలం తేది మరియు సమయం: 29-12-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

**రుణగ్రహీత: M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్, గ్యారంటార్లు: 1) శ్రీమతి పోచిమరెడ్డి అరుణ కుమారి, భర్త శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 2) శ్రీ నర్రావుల గంగిరెడ్డి, తండ్రి గంగిరెడ్డి, 3) శ్రీమతి నవ్య తేజ రాజంరెడ్డి భర్త శ్రీ పి. నరేన్ రామానుజుల రెడ్డి, 4) శ్రీ వెన్నపూస రాంరెడ్డి తండ్రి గంగిరెడ్డి, 5) శ్రీ పి. నరేన్ రామాంజుల రెడ్డి తండ్రి శ్రీ పి. రవీంద్రనాథ్ రెడ్డి, 6) శ్రీ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తండ్రి శ్రీ పి. రామానుజుల రెడ్డి, 7) శ్రీమతి పి. పద్మావతి భర్త శ్రీ పి. చంద్ర ప్రతాప్ రెడ్డి. బకాయి మొత్తం: 30-09-2023 నాటికి రూ. 50,38,47,801.80 (యాభై కోట్ల ముప్పై ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల ఒక్క రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు. **(22-05-2019 తేదీ గల డిమాండ్ నోటీసు ప్రకారం 22-05-2019 నాటికి బకాయి మొత్తం: రూ. 32,00,26,506.18పై. (ముప్పై రెండు కోట్ల ఇరవై ఆరు వేల ఐదు వందల ఆరు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు)

**ఆస్తి వివరణ :** i) నల్గొండ జిల్లా– 508355, దామరచర్ల గ్రామం వద్ద గల **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు (ఆస్తి యజమాని) చెందిన ఫ్యాక్టరీ భూమి మరియు భవనం.

**ఎ)** సర్వే నం. 750 లోని ఎ. 0.30 గుంటల విస్తీర్ణంగల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** చదలవాడ హన్మంత్‌రావుకు చెందిన భూమి, **దక్షిణం:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **తూర్పు:** M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** సర్వే నం. 761 లోని భూమి.

**బి)** సర్వే నం. 737,739, 741, 742, 743 మరియు 744లోని ఎ. 14-1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** భూరెడ్డి సైదిరెడ్డి సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 745, 744 & 746 మరియు మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 738లోని 40'రోడ్, **దక్షిణం:** వజీరాబాద్ శివారు, ఇండియా సిమెంట్స్ భూమి మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742, **తూర్పు:** సిహెచ్. రాహుల్ రెడ్డి యొక్క సర్వే నం. 737, సిహెచ్. వెంకట రమణారెడ్డి యొక్క సర్వే నం. 739 మరియు కె. సదాశివయ్య యొక్క సర్వే నం. 740, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 752, 754, భూరెడ్డి సైదిరెడ్డి సర్వే నం. 746 మరియు ఎస్. సైదిరెడ్డి యొక్క సర్వే నం. 742.

**సి)** సర్వే నం. 757, 750, 754, 753, 752, 751 మరియు 745లోని ఎ. 11-30 1/2 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నం. 761 (ప్రభుత్వ భూమి), చదలపాక హనుమంత్‌రావు యొక్క సర్వే నం. 750 మరియు అనిపిరెడ్డి కనికిరెడ్డి యొక్క సర్వే నం. 751, 745. **దక్షిణం:** మా సాయి ఫెర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 757 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **తూర్పు:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 743, 744 మరియు వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్స్ భూమి, **పడమర:** మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్ యొక్క సర్వే నం. 754, 753.

**డి)** సర్వే నం. 756, 757, 754, 753, 752, 744, 742, 739 మరియు 737లోని ఎ. 12-17 గుంటల విస్తీర్ణం గల భూమిపై నిర్మించిన ఫ్యాక్టరీ, షెడ్ మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** సర్వేనం. 757& 750లోని జి. సాంబయ్య భూమి, **దక్షిణం:** వజీరాబాద్ శివారు మరియు ఇండియా సిమెంట్ మరియు సైదిరెడ్డికి చెందిన భూమి, **తూర్పు:** సర్వే నం. 753, 754లో మా సాయి ఫర్టిలైజర్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన భూమి, **పడమర:** 30 అడుగుల రోడ్డు (రోడ్డు రైల్వే స్టేషన్ నుండి దామరచర్ల నుండి విష్ణుపురంకు వెళుతుంది) ii) **M/s హరిత ఫర్టిలైజర్స్ లిమిటెడ్**కు చెందిన నల్గొండ– 508 355, దామరచర్ల గ్రామం & మండలం వద్ద గల సర్వే నం. 756, 757, 754 & 753 లోని ప్లాంట్ & మెషినరీ ఎలక్ట్రిసిటీ బిల్: 11,16,942.00

GPS కోఆర్డినేట్స్: **16.71445 79.63935 స్వాధీనతా రకం: నిర్మాణాత్మక స్వాధీనత,** MSTC **ఆస్తి ID: UBINHYDSAM5206A**

**రిజర్వు ధర: రూ. 11,05,79,400/-; బయానా: రూ.1,10,58,000/-; బిడ్ పెంపుదల మొత్తం: రూ. 12,00,000/-**

**బయానా మొత్తం దాఖలు కొరకు ఆఖరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయం వరకు**
**రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు దిగువ సైట్స్ దర్శించండి. రిజిస్ట్రేషన్ సంబంధిత విచారణల కొరకు ibapiop@mstcecommerce. comకు ఇమెయిల్ చేయవలెను.**
బయానా చెల్లింపు/వాపసు సంబంధిత విచారణల కొరకు **ibapifin@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https://www. mstcecommerce. com/auctionhome /ibapi/index.jsp".** మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

**ఇ–వేలం తేది మరియు సమయం: 29-12-2023, మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. వరకు**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

తేది: 04-12-2023,
ప్రదేశం: హైదరాబాద్.
సం/–చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
SAM శాఖ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా